GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 267 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 26-03-2025 | పేజీలు : 3

## ఘట్కేసర్ ఫ్లై ఓవర్..నిధులు మంజూరు



**టి మీడియా, మార్చి 25హైదరాబాద్ :** గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం ఉదయం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏప్రిల్ 3న కొత్త మంత్రుల
# ప్రమాణ స్వీకారం

- మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ పచ్చజెండా
- నలుగురి తో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ భర్తీ



**టి మీడియా, మార్చి 25,హైదరాబాద్ బ్యూరో :**

త్వరలోనే రాష్ట్రంలో మంత్రివర్గం విస్తరణ జరగనుంది. సోమవారం సాయంత్రం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్' అంతర్జాతీయ సదస్సు'పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం.ఆరుగురికి చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి, రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

### ఈ ఎమ్మెల్యేలకు ఛాన్స్ దక్కే అవకాశం

మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం. చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. ఈయనను మంత్రివర్గంలో తీసుకోవడానికి సీఎం రేవంత్ గట్టిగా కోరుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలో విస్తృతంగా చర్చ జరిగింది. అయినా ఎన్నికల ముందు మంత్రి పదవి ఇస్తామనే హామీ మేరకు ఇవ్వనున్నట్లు సమాచారం. ఒకవేళ కేబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేసే అవకాశం వస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూ నాయక్, మురళీ నాయక్, రాంచంద్రునాయక్ , ప్రేమ్‌సాగర్‌రావు తదితర పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉప సభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉంది. చీఫ్‌విప్ పదవికి ఆదిశ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు సమాచారం. మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, ఏప్రిల్ 3న కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.




# ఫిర్యాదులు సున్నాగా చర్యలు

- అప్పుడే ప్రభుత్వ శాఖలు పనిచేసినట్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

**టి మీడియా, మార్చి 25,అమరావతి బ్యూరో :** ఫిర్యాదుల సంఖ్య సున్నాగా మారినప్పుడే ప్రభుత్వ శాఖలు, విభాగాలు సమర్ధంగా పనిచేసినట్లని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ అంశంపై కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. జూన్ 15వ తేదీ నుంచి ఈ నెల 19వ తేదీ వరకు రాష్ట్రంలో మొత్తం 8 లక్షల 26 వేల ఫిర్యాదులకు గానూ ఇప్పటి వరకు 7 లక్షల 22 వేల ఫిర్యాదులు పరిష్కరించారని అన్నారు. ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా ఎక్కువ ఫిర్యాదులు వచ్చే శాఖలు మరింత దృష్టి పెట్టాల అన్నారు.గ్రీవియెన్స్ రెడ్రెసల్?కు సంబంధించి ఎక్స్‌టర్నల్ ఆడిట్ చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి గ్రీవియెన్స్ ఫిర్యాదులు కనిష్ట స్థాయికి తగ్గాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై ప్రజెంటేషన్ ఇచ్చిన సీఎస్ విజయానంద్ రాష్ట్రంలో మొత్తం 8 లక్షల 26 వేల ఫిర్యాదులు వచ్చాయని సీఎంకు తెలిపారు. ఇందులో 5 లక్షల 72 వేల ఫిర్యాదుల ఆడిట్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్టు వివరించారు. ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2,59,642 రీ సర్వేకు సంబంధించిన అంశాలు, 2,34,944 రెవెన్యూ సదస్సులు ద్వారా వచ్చాయని మిగతా 1,9,494 ఫిర్యాదులు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ద్వారా వచ్చినట్టు విజయానంద్ తెలిపారు.స్వర్ణాంధ్ర 2047 కంటే ముందు 2029 నాటికి సాధించాల్సిన లక్ష్యాలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. 2029 నాటికి 29.29 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధన లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు. దీని కోసం వచ్చే ఐదేళ్లలో రూ.40.43 లక్షల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు. సర్వీసు రంగం ద్వారా 19.52 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని స్పష్టం చేశారు. పరిశ్రమల రంగం ద్వారా రూ. 11.9 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. వ్యవసాయం అనుబంధ రంగాల ద్వారా 5.85 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేశారు.

### ఏటా 15% వృద్ధితో స్వర్ణాంధ్ర-2047 విజన్

ఈ మూడు రంగాల్లోనూ ప్రభుత్వ పెట్టుబడులు రూ.9.29 లక్షల కోట్ల మేర, ప్రైవేటు పెట్టుబడులు రూ.31.14 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారానే 4.81 లక్షల కోట్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 2.5 లక్షల కోట్లు, వినూత్న విధానాల ద్వారా 2 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించేలా లక్ష్యాలుగా తెలిపారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధనతో స్వర్ణాంధ్ర-2047విజన్ సాధించాలని నిర్ణయం.

### తలసరి ఆదాయం రూ.55 లక్షలు లక్ష్యం

2047 నాటికి రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ నిలవాలని, రాష్ట్ర తలసరి ఆదాయం 55 లక్షలు చేరుకోవ డమే లక్ష్యమన్నారు. సగటు జీవిత కాలం 85 ఏళ్లకు పెంచడం, సంపూర్ణ అక్షరాస్యత, 60 శాతం పట్టణీకరణ, 2 శాతానికి నిరుద్యోగి తను తగ్గించడం లక్ష్యమన్నారు. 39.12 లక్షల కోట్ల ఎగుమతులు సాధించడం లక్ష్యాలుగా పేర్కొన్నారు.

## క్యాన్సర్ బాధితుడి మాటకు
## మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు !



### కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత

**టి మీడియా, మార్చి 25హైదరాబాద్ :** సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లా పాలిమల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ... హైదరాబాద్ లోని స్పర్శ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి ధైర్యం చెప్పారు.




# పెట్టుబడులే లక్ష్యంగా..

### జపాన్‌లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, మార్చి 25,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. దాదాపు ఎనిమిది రోజులపాటు జపాన్ పర్యటనలో ఉంటారు సీఎం రేవంత్ రెడ్డి. జపాన్ లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారితన అభివృద్ధితో పాటు తెలంగాణకు పెట్టుబడులను తీసుకొచ్చే లక్ష్యంతో ఆయన ఈ పర్యటనకు వెళ్తున్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతోపాటు స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా వారిని కోరే ఛాన్స్ ఉంది. ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులపై జపాన్ కంపెనీలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కూడా జపాన్ వెళ్లనున్నారు. గతంలో ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈసారి పర్యటనలో జపాన్ సంస్థల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి పెరగడంతోపాటు రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏప్రిల్ 15 నుంచి 23 వరకు జపాన్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఏప్రిల్ 15 లోపు డీ లిమిటేషన్‌పై హైదరాబాద్‌లో రెండో మీటింగ్ నిర్వహించే యోచనలో ఉన్నారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే ఆయన ఢిల్లీ బయల్దేరి అక్కడి నుంచి జపాన్ పర్యటనకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపారు.

## అఘోరీతో బీటెక్ యువతి జంప్

### - మరో లేడీ అఘోరీగా మారబోతుందా ..?



**టి మీడియా, మార్చి 25,మంగళగిరి:** తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ గురించి తెలియని వారు ఉండరు. ఆ మధ్య ఆమె వరుసగా ఆలయాలకు వెళ్లి అక్కడ నానా హంగామా చేసింది. అయితే కొద్దిరోజులుగా ఆమె పెద్దగా కనిపించడం లేదు. అయితే తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో బిటెక్ చదువుతున్న విద్యార్థిని అఘోరీగా మారటానికి ఇంటిలో నుంచి వెళ్ళిపోవడం కలకలం రేపుతోంది. ప్రియదర్శిని కాలేజ్ లో బిటెక్ చదివిన విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం మంగళగిరికి వచ్చిన లేడీ అఘోరీతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొద్దీ రోజుల పాటు విద్యార్థిని ఇంట్లోనే అఘోరీ బస చేసింది. ఆ క్రమంలో అఘోరికీ, యువతికి మధ్య సాన్నిహిత్యం పెరిగింది.రెండు రోజుల క్రితం మేజర్ అయిన యువతి తాను అఘోరీగా మారటానికి హైదరాబాద్ వెలుతున్నట్లు పోలీసులకు చెప్పి వెళ్ళింది. తాను మేజర్‌ను అని, అయితే తన తల్లిదండ్రులకు తాను అఘోరీగా మారటం ఇష్టం లేదని దీంతో ఇల్లు విడిచి వెళ్ళిపోతున్నట్లు చెప్పింది. యువతి తండ్రి కోటయ్య పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అంతకుముందే ఆ యువతి పోలీసులకు తాను వెళ్ళిపోతున్నట్లు చెప్పడంతో అదే విషయాన్ని పోలీసులు తల్లిదండ్రులుకు చెప్పారు. దీంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తమ కూతురిని అఘోరి వశపరుచుకుందని ఆరోపించారు. అఘోరి చెర నుంచి తమ కూతురును విడిపించి తమకు అప్పగించాలని వేడుకుంటున్నారు .అఘోరీ తమ కూతురిని కిడ్నాప్ చేసిందని పేరెంట్స్ ఆరోపించారు. గత కొన్ని రోజులుగా శ్రీ వర్షిణి అఘోరీతోనే ఉంటోందని.. తన కూతురికి మత్తు మందు ఇచ్చి, అఘోరీ తన వశం చేసుకుందని తండ్రి కోటయ్య ఆరోపిస్తున్నారు. లేడీ అఘోరీ తమ కూతురిని కిడ్నాప్ చేసిందని.. తమ మాట వినడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి



- -నకిలీ విత్తనాల ను నియంత్రించాలి
- -లోక్ సభలోఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**టి మీడియా, మార్చి 25,న్యూఢిల్లీ :** తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది. తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు. వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

## లక్ష కోట్లతో బడ్జెట్
### ప్రవేశపెట్టిన ఢిల్లీ సిఎం రేఖాగుప్తా

**టి మీడియా, మార్చి 25,న్యూఢిల్లీ :**



ఢిల్లీ రాష్ట్ర బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదంతో.. ముఖ్యమంత్రి రేఖాగుప్తా మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 2025-26 సంవత్సరానికిగాను లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత సంవత్సరం కంటే 31.5 శాతం ఎక్కువ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ బడ్జెట్‌లో మహిళా సమృద్ధి యోజన పథకానికి 5,100 కోట్లు, మూల ధన వ్యయం కోసం 28,000 కోట్లు, మెరుగైన మౌలిక సదుపాయాల కోసం వెయ్యి కోట్లను కేటాయించినట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆమె పేర్కొన్నారు. ఇక ఆయుష్మాన్ స్కీమ్ కింద రూ. 2,144 కోట్లు, రోడ్లు -వంతెన మౌలిక సదుపాయాలకు రూ. 3843, మురికివాడలు.. కాలనీలో ప్రాథమిక సౌకర్యాల కోసం 696 కోట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. కాగా, ఈ సందర్భంగా ఆమె గత ఆప్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. యమునా నదిని శుభ్రం చేయడంలోనూ, రోడ్లు వేయడంలోనూ, గాలి కాలుష్యాన్ని నివారించడంలోనూ ఇలా అన్ని అంశాల్లో ఆప్ ప్రభుత్వం విఫలమైందని ఆమె తీవ్రంగా విమర్శించారు.

### వెలుగులోకినిత్యానంద కొత్త ఘనకార్యం
-బొలీవియన్ దేశాన్ని సైతం వదల్లేదు

3లో..

# వివాహం చేసుకుని సంవత్సరాలు గడిచాయా

- **వివాహ ధృవీకరణ పత్రం పొందలేదా**

**టి మీడియా, మార్చి 25, కల్చరల్:**

మీరు వివాహం చేసుకుని చాలా సంవత్సరాలు గడిచిపోయాయి, కానీ ఇంకా వివాహ ధృవీకరణ పత్రం పొందలేదా? మీరు ఏమి చేయగలరో తెలుసుకోవడానికి ఈ కథనాన్ని చదవండి. చాలా మందికి "నా వివాహ ధృవీకరణ పత్రం నాకు లభిస్తుందా?" వంటి ప్రశ్నలు ఉంటాయి. వివాహం జరిగి చాలా సంవత్సరాలు గడిచిపోయి ఉండవచ్చు. లేదా ఒక విధానాన్ని సరిగ్గా పాటించకపోవచ్చు. కానీ చింతించకండి, సమాధానం అవును. మీ వివాహాన్ని ధృవీకరించడానికి మీరు మీ వివాహ ఆహ్వాన కార్డును కూడా ప్రదర్శించాల్సిన అవసరం లేదు. వాకిల్‌సెర్చ్ మీ వివాహ ధృవీకరణ పత్రంతో సులభంగా మరియు సరళంగా మీకు సహాయం చేస్తుంది. 5 సంవత్సరాల తర్వాత మీరు వివాహాన్ని ఎలా నమోదు చేసుకోవాలో వివరంగా చూద్దాం. వివాహ నమోదు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హతవివాహం సమయంలో వరుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి., వధువు వయస్సు 18 సంవత్సరాలు పైబడి ఉండాలి.వివాహ నమోదుకు అవసరమైన పత్రాలుపూర్తిగా నింపిన దరఖాస్తు - https://servic-es.india.gov.in/service/ జంటలు ఇద్దరూ గుర్తించినది.

జంటల గుర్తింపు రుజువు,ఇంకా, జంట పుట్టిన తేదీకి రుజువు ,పాస్‌పోర్ట్ సైజులో రెండు ఫోటోలు

అదనంగా, 1 వివాహ చిత్రం ఆమోదించబడిన సమూహంలో భర్త , భార్య అఫిడవిట్లను వేరు చేయండి

ఆధార్ కార్డు తరువాత, 2బి -సైజు వరుడు మరియు వధువు ఉమ్మడి ఛాయాచిత్రాల 6 కాపీలు

ఇంకా, రిజిస్ట్రేషన్ తేదీ తర్వాత మూడు నెలల తర్వాత అభ్యర్థన సమర్పించినప్పుడు ఆలస్యమైన అఫిడవిట్.

వివాహ నమోదు విధానం

భారతదేశంలో వివాహ నమోదు విధానం రాష్ట్రం మరియు అనుసరించే నిర్దిష్ట విధానాలను బట్టి మారవచ్చు. దశ 1: స్థానిక వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి వివాహ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో పొందండి లేదా అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోండి.దశ 2: వధూవరుల పేర్లు మరియు చిరునామాలు, వారి వయస్సులు మరియు ఇతర సంబంధిత సమాచారంతో సహా అవసరమైన వివరాలతో ఫారమ్‌ను పూరించండి.దశ 3: వయస్సు మరియు గుర్తింపు రుజువు, నివాస రుజువు మరియు ఛాయాచిత్రాలు వంటి అవసరమైన పత్రాలను జత చేయండి.దశ 4: దరఖాస్తు ఫారమ్ మరియు పత్రాలను స్థానిక వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నిర్ణీత రుసుములతో పాటు సమర్పించండి.దశ 5: అధికారులు పత్రాలను ధృవీకరిస్తారు మరియు వివాహానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని నిర్ధారించుకోవడానికి విచారణ నిర్వహిస్తారు.దశ 6: ఎటువంటి అభ్యంతరాలు లేకుంటే, వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ నిర్ణీత సమయ వ్యవధిలోపు జారీ చేయబడుతుంది.



**వివాహ రిజిస్ట్రేషన్ ఫారం**

వివాహ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను స్థానిక వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి పొందవచ్చు లేదా అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఫారమ్‌లో సాధారణంగా వధూవరుల పేర్లు మరియు చిరునామాలు, వారి వయస్సులు మరియు ఇతర సంబంధిత సమాచారం కోసం ఫీల్డ్‌లు ఉంటాయి.

ఫారమ్‌కు వయస్సు మరియు గుర్తింపు రుజువు, నివాస రుజువు మరియు ఛాయాచిత్రాలు వంటి కొన్ని పత్రాలను కూడా జతచేయవలసి ఉంటుంది. సజావుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్ధారించడానికి ఫారమ్‌ను ఖచ్చితంగా పూరించడం మరియు అవసరమైన అన్ని పత్రాలను జతచేయడం ముఖ్యం.

వివాహ నమోదు కోసం సాక్షులువివాహాన్ని నమోదు చేసుకోవడానికి సాక్షి సంతకం పొందడం ముఖ్యం . కాబట్టి, వివాహానికి సాక్షిగా మారడానికి కొన్ని నియమాలు ఉన్నాయి. అవిసాక్షికి 21 సంవత్సరాలు ఉండాలి.

అదనంగా, ఆ జంట వివాహాన్ని చూసిన ఎవరైనా వివాహ నమోదుకు సాక్షిగా ఉంటారు.అంతేకాకుండా, ప్రతి వధువు మరియు వరుడి నుండి సాక్షులను దగ్గరి రక్త సంబంధం ఉన్నవారిగా ఎంపిక చేస్తారు. ప్రాధాన్యంగా, వారి గుర్తింపు మరియు చిరునామా ధృవీకరణతో పాటు తల్లిదండ్రులలో ఒకరు రిజిస్ట్రేషన్‌కు సాక్షిగా ఉండాలని వారు పట్టుబడుతున్నారు.సాక్షి నుండి కొన్ని పత్రాలు అవసరం.పాన్ కార్డ్,ఆధార్ కార్డు,ఇంకా, స్వీయ-ధృవీకరించబడిన చిరునామా రుజువు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌తో నోటరీ చేయబడిన అఫిడవిట్వివాహ నమోదు రుసుములు,వివాహం అయిన 90 రోజుల్లోపు 100,90 రోజుల తర్వాత కానీవివాహం అయిన 1 సంవత్సరం లోపు 200వివాహం అయిన 1 సంవత్సరం తర్వాత 300 ప్రస్తుతానికి, చాలా రాష్ట్రాల్లో ఆలస్య రుసుము నిబంధన లేదు, కొన్ని రాష్ట్రాల్లో సంవత్సరానికి ? 250 ఆలస్య రిజిస్ట్రేషన్ జరిమానా ఉంది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా, వివాహం మరియు వివాహ ధృవీకరణ పత్రాన్ని 60 రోజుల్లోపు నమోదు చేయాలి. అయినప్పటికీ, అది నమోదు కాకపోతే, చింతించకండి. ఎందుకంటే మా వకిల్‌సెర్చ్ బృందం మీకు సహాయం చేస్తుంది మరియు మీ వివాహాన్ని సులభంగా నమోదు చేసుకోవడానికి మీకు సహాయపడుతుంది.

**వివాహం నమోదు కాకపోతే ఏమి జరుగుతుంది?**

ఒక వివాహం నమోదు కాకపోతే, అది ఇప్పటికీ చాలా ప్రయోజనాల కోసం చెల్లుబాటు అయ్యేదిగా మరియు చట్టబద్ధంగా గుర్తించబడినదిగా పరిగణించబడుతుంది, కానీ చట్టపరమైన ప్రయోజనాల కోసం వివాహం ఉనికిని నిరూపించడం లేదా కొన్ని ప్రభుత్వ ప్రయోజనాలను పొందడం వంటి కొన్ని పరిస్థితులలో ఇది ఇబ్బందులను సృష్టించవచ్చు. వివాహం చట్టబద్ధంగా గుర్తించబడిందని నిర్ధారించుకోవడానికి మరియు నమోదు చేయని వివాహాల నుండి తలెత్తే సంభావ్య సమస్యలను నివారించడానికి దానిని నమోదు చేసుకోవాలని సిఫార్సు చేయబడింది.

భారతదేశంలో వివాహాలను నమోదు చేసుకోవడానికి భారతదేశంలో వివాహాన్ని నమోదు చేసుకోవడానికి పట్టే సమయం రాష్ట్రం మరియు అనుసరించే నిర్దిష్ట విధానాలను బట్టి మారవచ్చు. సాధారణంగా, ఈ ప్రక్రియ సాధారణంగా దరఖాస్తు తేదీ నుండి 15 నుండి 60 రోజుల మధ్య పడుతుంది. అయితే, కొన్ని రాష్ట్రాలు సర్టిఫికేట్‌ను వేగంగా జారీ చేయడానికి వేగవంతమైన లేదా తత్కాల్ సేవలను కూడా అందిస్తాయి. భారతదేశంలో 5 సంవత్సరాల తర్వాత నేను వివాహ ధృవీకరణ పత్రాన్ని ఎలా పొందగలను? భారతదేశంలో 5 సంవత్సరాలు గడిచిన తర్వాత వివాహ ధృవీకరణ పత్రాన్ని పొందడానికి, మీరు ప్రామాణిక రిజిస్ట్రేషన్ ప్రక్రియను అనుసరించవచ్చు, ఇది రాష్ట్రాల వారీగా మారవచ్చు. ఈ ప్రక్రియలో సాధారణంగా వివాహ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తును అవసరమైన పత్రాలు మరియు రుసుములతో పాటు స్థానిక వివాహ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సమర్పించడం జరుగుతుంది. అప్పుడు అధికారులు పత్రాలను ధృవీకరిస్తారు మరియు వివాహానికి ఎటువంటి అభ్యంతరాలు లేవని నిర్ధారించుకోవడానికి విచారణ నిర్వహిస్తారు. ఎటువంటి అభ్యంతరాలు లేకపోతే, వివాహాన్ని నమోదు చేసుకోవచ్చు.భారతదేశంలో 2023 లో కోర్టు వివాహానికి సంబంధించిన కొత్త నియమాలు ఏమిటి?2023 లో, భారత ప్రభుత్వం కోర్టు వివాహం కోసం కొత్త నియమాలను ప్రవేశపెట్టింది. ఉదాహరణకు, ప్రక్రియను సరళీకృతం చేశారు మరియు వివాహాన్ని ఇప్పుడు ఆన్‌లైన్‌లో పొందవచ్చు, భౌతికంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం తగ్గుతుంది.

**వీసా కోసం వివాహ ధృవీకరణ పత్రం అవసరమా?**

అవును, యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాలలో కుటుంబ లేదా జీవిత భాగస్వామి వీసాలు వంటి కొన్ని రకాల వీసాలను పొందడానికి సాధారణంగా వివాహ ధృవీకరణ పత్రం అవసరం. వీసా జారీ చేసే దేశం వివాహ రుజువును అడగవచ్చు మరియు వివాహ ధృవీకరణ పత్రం యొక్క ధృవీకరించబడిన కాపీని అవసరం కావచ్చు. వీసా జారీ చేసే దేశం యొక్క నిర్దిష్ట అవసరాలను తనిఖీ చేయడం ఎల్లప్పుడూ సిఫార్సు చేయబడింది.

## ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

- **ఆర్. కుమార్ఆలయ కమిటీ అధ్యక్షులు**

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని రాయిగడ్డ వీధి (1వ వార్డు)లోని కల్ప వృక్షాలయంలో స్వయంభువుగా వెలసిన శక్తి స్వరుపిణి శ్రీ దుర్గ అమ్మవారి నూతన ఆలయ అభివృద్ధికి, నిర్మాణానికి దాతలు సహకరించాలని రాయిగడ్డ సంక్షేమం సంఘం, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆర్ కుమార్ ఓ ప్రకటనలో కోరారు. గతేడాది రాయిగడ్డ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్వస్తి శ్రీ శోభకృత నామ సంవత్సరం మాఘ మాసం బహుళ పంచమి తేది ఫిబ్రవరి 29న ఆలయ నిర్మాణానికి అంకురార్పణ, స్వయంభువుగా వెలసిన శ్రీ దుర్గ అమ్మవారికి నామకరణం మహోత్సవం వైభవంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి నూతన గర్భగుడి నిర్మాణానికి పీఠం పనులు పూర్తి చేశామన్నారు. కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారమై విరాజిల్లుతున్న శక్తి స్వరూపిణి శ్రీ దుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి దాతలు తమవంతు ఆర్థిక సాయం అందజేస్తూ మీకు తెలిసిన వారితో ఆర్థిక సాహాయం చేయించి ఆలయ నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి మనస్ఫూర్తిగా సహకరించి శ్రీ దుర్గ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటస్వామి, సి ఆంజనేయులు, బి. తిరుమల్, బి. శేఖర్, రాఘవేంద్ర, జి. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి శత జయంతి ఉత్సవాలు

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**



సాహితీ కళావేదిక తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యములో మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అధ్యక్షతన శనివారం 29న దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు మహాకవి డాక్టర్.దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహింప బడతాయని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు.దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య రచనలు ఈ తరానికి రాబోవు తారలకు స్ఫూర్తిదాయకం కావాలని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని సాహితీవేత్తలు,కవులు,కళాకారులు ,తెలంగాణవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, ఉంగ్లం.తిరుమల్, మహేష్ వర్ రెడ్డి, నందిమల్ల.అశోక్, పలుస.శంకర్ గౌడ్, నారాయణ్ రెడ్డి,బైరోజు చంద్రశేఖర్,గంధం.నాగరాజు,చిట్యాల.రాము, జోహేబ్బ్ హుస్సేన్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పంచాంగాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**

జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ వేద పండితులచే రూపొందించిన విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, ప్రజలను చైతన్య పరిచే ప్రబోధాలు అర్చకుల నుండి రావాలని ఆయన కోరారు. అర్చకులు వల్లించే మంత్రాల యొక్క విశిష్టత, అర్థం తెలియజేసి భక్తులను సన్మార్గం వైపు మల్లించాలని ఆయన అన్నారు. ఈ తెలుగు ఉగాది నూతన సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో మంచి మార్పు తీసుకు రావాలని , అందరికి శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వేదపండితులు ఎస్పీ రావుల గిరిధర్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణదాసు గోవర్ధనాచారి, గౌరవాధ్యక్షులు లవకుమారాచారి, హిమవంతాచారి, నరసింహాచారి, బ్రహ్మాచారి, బైరోజు చంద్ర శేఖర్, విరాట్ ఆచారి, శ్రీహరి ఆచారి, విక్రమ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

- **పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**టీ మీడియా, మార్చి 25,రామకృష్ణపూర్ :**

తనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు,హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని అలాగే బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు తనపై కేసు నమోదు చెయ్యాలని చెన్నూర్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ఆర్కేపి పోలీసు స్టేషన్ లో మంగళవారం ఎస్సై రాజశేఖర్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్,రామిడి కుమార్,మాజి ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య,రేవేల్లి ఓదెలు,జిలకర మహేష్,పారుపెల్లి తిరుపతి, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## చలి వేంద్రని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 25, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి మంగళవారం ఏర్పటు చేసిన చలి వేంద్రని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ,రంగయ్య ,కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పుట్టుచీర కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**

హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన పెద్దమందడి మండలం మనగిల్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్రాములు మనవరాలు యశస్విని పట్టుచీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, ఇలాంటి ఆనందాలు వారి భవిష్యత్తులో మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనిగిల్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహం కోసం నిత్యావసర వస్తువులు

- **అందజేసిన ఏఐటియుసి నాయకులు**

**టీ మీడియా,మార్చి 25,గోదావరిఖని:**

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి 5 లో స్కావెంజర్ గా పనిచేస్తున్న నిరుపేద మహిళ కూతురి పెళ్లి కి మంగళవారం ఏఐటియుసి ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్,ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో కార్మికుల నుంచి బియ్యం,ఆయిల్ క్యాన్లు,ఇతర నిత్యావసర వస్తువులు సేకరించి విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి నాయకులు గండి ప్రసాద్,బోగ సతీష్ బాబు, ఓసిపి 5 నాయకులు చందా తిరుపతి,ఎడవల్లి రాజిరెడ్డి,ఉదయభాను, రాయుడు శ్రీనివాస్, సామల సత్యనారాయణ, భక్తి శ్రీనివాస్, వెంకటస్వామి,సోమ నర్సయ్య,పిడుగు శ్రీనివాస్,సమ్మయ్య, సురేష్,రాజేంద్రప్రసాద్ నర్మదా,అశోక్,హుస్సేన్, అన్ని కమిటీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిస్కోతో ఒప్పందానికి ఇప్పాల రవీంద్రారెడ్డి

- **లోకేశ్ సహా టీడీపీ నేతల ఆగ్రహం**

**టి మీడియా, మార్చి 25,అమరావతి బ్యూరో :**



సోషల్ మీడియాలో చంద్రబాబు, లోకేశ్? ఇతర తెలుగుదేశం నేతలపై పోస్టులు పెట్టిన ఇప్పాల రవీంద్రారెడ్డి మంత్రి నారా లోకేశ్?ను కలవడంపై సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. సిస్కోతో మంగళవారం ఉదయం ఏపీ ప్రభుత్వం చేసిన ఎంఓయు సందర్భంగా సిస్కో టెరిటరీ అకౌంట్ మేనేజర్?గా ఇప్పాల రవీంద్రారెడ్డి హాజరు అయ్యారు.ఎంఓయూ మొత్తాన్ని రవీంద్రారెడ్డి కోఆర్డినేట్ చేసిన వైనం తెలుసుకొన్న తెలుగుదేశం నేతలు కంగుతిన్నారు. రవీంద్రారెడ్డి హాజరుపై ఆ తరువాత టీడీపీ నేతలు సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు. గతంలో రవీంద్రారెడ్డి పెట్టిన అసభ్యకర పోస్టులను కూడా తెలుగుదేశం నేతలు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ చేస్తున్నారు. ఇతన్ని లోకేశ్?ను కలిసేందుకు ఎలా రానిచ్చారని నిలదీస్తున్నారు. ఈ విషయం తెలుసుకొని సీరియస్ అయిన లోకేశ్?, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.లోకేశ్? ఓఎస్?డీ సిస్కోకు ఘాటుగా లేఖ చేశారు. సోషల్ మీడియాలో ఇప్పాల రవీంద్రారెడ్డి తమ పార్టీ న్యాయకత్వం, నేతలపై పెట్టిన పోస్టులను గురించి లేఖలో ప్రస్తావించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సిస్కో చేపట్టే ప్రాజెక్టు వ్యవహారంలో ఇప్పాల రవీంద్రారెడ్డిని పక్కన పెట్టాలని కోరారు. తాము రాసిన మెయిల్?పై వెంటనే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు.సిస్కోతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం: కాగా రాష్ట్రంలోని ఉన్నత, వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్?డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కోతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మంత్రి లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను సిస్కో అందిందనుంది. ఈ ఒప్పందం ద్వారా 50,000 మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ ఇస్తుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది.



## ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, మార్చి 25, మేడ్చల్:**

మంగళవారం రోజు ఆస్తిపన్ను వసూల్లో భాగంగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించినారు, ముఖ్యంగా పెండింగ్ బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి, ఆస్తిపన్ను చెల్లించాలని సూచించినారు, అలా చెల్లించలేని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు, అదేవిధంగా అన్ అసెస్మెంట్ అండర్ అసెస్మెంట్ ప్రాపర్టీలు ఏమన్నా ఉంటే వెంటనే గుర్తించి ఆస్తిపను విధించాలని సూచించారు, గృహ యజమానుదారులందరూ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా వ్యాపార సముదాయాలు అనగా కిరాణా షాపులు, హోటల్స్, రెస్టారెంట్లు లకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు

## నీటి సమస్యను పరిష్కరించిన వజ్రాల రమేష్

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో 24వ వార్డులో గత వారం రోజుల నుంచి పైపు పగిలి వాటర్ లీకేజ్ ఉండడం వలన కాలనీలో ఉన్న ప్రజలకు సరిపడా నీళ్లు రాకపోవడంతో సమాచారం తెలుసుకున్న ప్రజా సేవకులు వజ్రాల రమేష్ దగ్గర ఉండి మరమ్మతులు చేయించడం జరిగింది. దీంతో నీటి సమస్యను పరిశీలించిన వజ్రాల రమేష్ ను కాలనీ ప్రజల అభినందించారు.

# హైడ్రా, జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

- **అగ్నిప్రమాదాలు, వరద ముంపు నివారణకు కమిటీలు**

**టి మీడియా, మార్చి 25,హైదరాబాద్ బ్యూరో :**




హైదరాబాద్ నగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై జీహెచ్ఎంసీ, హైడ్రా ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వరద ముప్పుతో పాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్షించారు.

**అవగాహన కల్పించాలి**

అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు హైడ్రా, జీహెచ్?ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్?ఎంసీ అధికారులతో మరో కమిటీ వేయాలని ఇరు కమిషనర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు కమిటీలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాలను తెలుసుకోవడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.వరద నీరు సాఫీగా సాగేందుకు చర్యలు : ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నివాసాలు, వాణిజ్య సముదాయాల యజమానులు నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు, వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు.

### అగ్నిప్రమాదాలను నివారించాలి

క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి వరద నీరు దగ్గరలో ఉన్న చెరువుల్లోకి చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని ఆదేశించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నగరంలో వరద ముప్పుతో పాటు అగ్నిప్రమాదాలను నివారించాలని ఆదేశించారు.

# పెరుగుతున్న పెళ్లికాని ప్రసాదు'లు

- అమ్మాయిల ఆ కోరికలే కారణమా?
- వివాహం కావాలంటే సొంతిల్లు, ఉద్యోగం ఉండాల్సిందే?

**టి మీడియా, మార్చి 25, కల్చరల్ :** ప్రస్తుతం అన్ని వర్గాల్లోనూ పెళ్లికాని ప్రసాదుల సంఖ్య అధికమవుతోంది. గతంలో ఆడపిల్ల ఇంట్లో ఉంటే గుండెల మీద కుంపటి అనుకునేవారు. పెళ్లి కుమారుడికి కట్నకానుకలు ఇవ్వడానికి అప్పు చేసేవారు. ఇప్పుడు ఇదంతా పూర్తిగా మారిపోయింది. కట్నం మాట దేవుడెరుగు, అమ్మాయి వివాహం చేసుకోవడానికి ఒప్పుకుంటే చాలు అని అనుకుంటున్నారు చాలా మంది యువకులు. ప్రస్తుతం పెళ్లి విషయంలో సామాజికంగా చాలా మార్పులు వచ్చాయి. ఈ దశాబ్దంలో అన్ని వర్గాల్లోనూ అమ్మాయిల కొరత కనిపిస్తోంది. గతంలో కుటుంబ పెద్దలు చూసిన సంబంధాన్ని మారు మాట్లాడకుండా అమ్మాయిలు పెళ్లి చేసుకునే వారు. ఆడ బిడ్డ అభిప్రాయాన్ని అంతగా పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు. ప్రస్తుతం యువతరం తమ మనోభావాలకు అనుగుణంగా జీవిత భాగస్వామిని ఎంచుకుంటున్నారు.సొంతిల్లు, ఉద్యోగం ఉండాల్సిందే : ఒకప్పుడు కలల రాకుమారి కోసం వచ్చిన సంబంధానికల్లా వంక పెట్టేవారు అబ్బాయిలు. ఇప్పుడు పరిస్థితి తారుమారు అయింది. అబ్బాయి బాగుండాలి. మంచి వ్యాపారం లేదా ఉద్యోగం చేసైనా 2 చేతులా సంపాదించాలి.



సొంత ఇల్లు తప్పనిసరి. చిన్న కుటుంబమై ఉండాలి. ఇలా అమ్మాయిల కోరికలతో పెళ్లికాని ప్రసాదుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.జీవితంలో మంచిగా స్థిరపడాలని : జీవితంలో స్థిరపడాలి. మంచి ఉద్యోగంలో చేరాలి. ఆర్థికంగా ఎదగాలి. అనే వెంపర్లాటలో యువత వివాహాన్ని వాయిదా వేస్తోంది. 30 దాటాక సరైన జోడీ దొరక్క చాలా మంది ఒంటరిగా మిగిలిపోతున్నారు. మగ వారిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది.

**ఇరుగు పొరుగు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్రానికి సరిహద్దు కలిగి ఉంది. సరిహద్దు లోనివారు మహారాష్ట్ర నుంచి పెళ్లి సంబంధాలు కుదుర్చుకుంటున్నారు. భాషా, ఇతర వ్యవహారాలు దగ్గరగా ఉండటంతో అక్కడి వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని వివాహం చేసుకుంటున్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఒకరు డబ్బులు బాగా సంపాదించాలని, మంచి బిజినెస్? చేయాలని వివాహం చేసుకోలేదు. అతను ఆర్థికంగా బాగానే ఎదిగారు. వయసు 40కి చేరువైంది. ఆ సామాజిక వర్గంలో పిల్లను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. వేరే సామాజిక వర్గం అమ్మాయిని చేసుకోవాలని మిత్రులు సూచించినా ఇంట్లో పట్టింపులు ఎక్కువ. ఎవరో ఒకరు దొరక్కపోతారా అని వేచి చూశాడు. కానీ ఎవరూ దొరకలేదు. ప్రస్తుతం అతని వయసు 45కు చేరింది. ఇప్పుడు ఏ సామాజిక వర్గం అయినా ఫర్వాలేదనే స్థాయికి వచ్చేశాడు. బెల్లంపల్లికి చెందిన ఓ వ్యక్తి జాబ్? సాధించే వరకు పెళ్లి చేసుకోలేదు. డిగ్రీలు వచ్చాయి. కానీ అతనికి జాబ్? రాలేదు. వయసు దాటి పోయింది. ప్రస్తుతం పిల్లను ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్నత చదువులు చదువుకునే వయసులో అతనికి మంచి పెళ్లి సంబంధాలు వచ్చాయి. జాబ్? కోసం నిరీక్షించడంతో ఉద్యోగం రాక వివాహానికి అమ్మాయి దొరకడం లేదని బాధ పడుతున్నాడు. ఆచారాలు, వృత్తి పాటించే ఓ వర్గంలో ఆదాయం బాగా వస్తోంది. సమాజంలో గౌరవం ఉంది. అదే వృత్తిలో ఉండే కుటుంబాల్లోని ఆడపిల్లలు వివాహం చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఏదో ఒక జాబ్? చేసే వాడైతే చాలనే భావన వ్యక్తం అవుతోంది.

## కోనోకార్పస్ మొక్కలు వెంటనే తొలగించాలి

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




**టి మీడియా, మార్చి 25,హైదరాబాద్ :** హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దులను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు.దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో హరితహారంలో భాగంగా 200 కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నారని, అందులో ఆక్సిజన్ పీల్చి కార్బన్ డై ఆక్సైడ్ వదిలే హానికరమైన కోనోకార్పస్ మొక్కలు కూడా ఉన్నాయని తెలిపారు. వాటి మీద కనీసం పిచ్చుకలు కూడా వాలడానికి ఇష్టపడవని చెప్పారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. అవి కొన్ని మొక్కలు మాత్రమే కలిశాయని, పెరిగిన 7 శాతంలో అవి తక్కువేనని చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ.. కొన్ని కాదు.. పెద్ద మొత్తంలో అవే ఉన్నాయని, హైవే రోడ్ల వెంట, డివైడర్లపై కూడా అవే ఉన్నాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సభాపతి సూచించారు.

## కరెంట్ కోతలు ఎత్తివేయాలి



**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :** కరెంట్ కోతలు ఎత్తివేయాలని మండల బి. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యములో మంగళవారం రైతులు ధర్నా నిర్వహించి నాచహళ్లి సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఏ డి , ఏఈ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు కే . మాణిక్యం, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డేగ మహేశ్వర్ రెడ్డి, నాయకులు, మాధవరెడ్డి, ధర్మ నాయక్, నరేష్ శంకర్ నాయక్ చిట్యాల రాము, నారాయణ నాయక్, టీకానాయక్, మాజీ సర్పంచ్ కొండన్న మనోహర్, కృష్ణ నాయక్ , నాయకులు వెంకటయ్య అంజి శేఖర్ శివ రామకృష్ణ గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు.




## విజయవంతమైన సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

**టి మీడియా, మార్చి 25, రఘునాథపాలెం**

రఘునాథపాలెం లో గల మహాత్మ జ్యోతిరావు పూలే డిగ్రీ మహిళా కళాశాలలో మూడు రోజుల సి పి ఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ కార్యక్రమం భాగంగా ఈరోజు కళాశాల విద్యార్థినిలు అందరికీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష హాస్పిటల్ నుండి వచ్చిన డాక్టర్ మానస గారిచే సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామును మరియు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమలో హైదరాబాదు నుండి వచ్చినటువంటి ఎస్ ల్యాబ్స్ నుండి వచ్చిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ మేకా పని భూషణ్ క్యాన్సర్ ఎన్ని రకాలు అవి ఏ విధంగా వస్తాయి వాటిని ఎలా గుర్తించాలి మరియు ఎటువంటి ట్రీట్మెంట్ ను తీసుకోవాలనే దానిమీద మంచి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సి పి ఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వలన హార్ట్ ఎటాక్ వచ్చిన వారిని ఎలా రికవరీ చేయాలని సిపిఆర్ ట్రైనర్ డాక్టర్ నరసింహారావు వివరించడం జరిగినది. ఇలాంటి కార్యక్రమం మా కళాశాలలో నిర్వహించినందుకు విద్యార్థినిలు ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్,రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ సూర్యప్రకాష్ రావు, స్టేట్ ఎంసీ మెంబర్ సాదినేని జనార్ధన రావు,జి నాగేశ్వరరావు,తాత రాఘవయ్య ఈ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 25, మేడ్చల్:**



తెలంగాణ బడ్జెట్ 2025 -26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 లో నాటి ముఖ్యమంత్రివర్యులు, పెద్దలు కేసీఆర్ గారు కుత్బుల్లాపూర్ లో డిగ్రీ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఇటు డిగ్రీ విద్యార్థులకు,అటుఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున ప్రభుత్వం వెంటనే హెచ్ఎండిఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటి స్థలంలో ఐదు ఎకరాలను కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చు. ఈ కళాశాల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చేసిన వారమవుతాము.

## అవసరమైన వస్తువులు పంపిణి

**టీ మీడియా మార్చి ఎండపల్లి:**



మండలం లోని అంబార్ పేట గ్రామానికి చెందిన సముద్రాల రమేష్ అరుణ ల 30,వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామం లోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల కు స్వీట్స్, బిస్కెట్లు, పంచి వారికి ఉపయోగపడే పెన్ను లు పెన్సిల్లు బలపాలు విద్యార్థుల కు పంచిపెట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్థులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఆపాలని ఆందోళన

**టీ మీడియా మార్చి 25 ఆత్మకూర్ :**




నారాయణపేట నుండి కర్నూల్ వెళ్లే బస్సు మిట్ట నందిమల్ల గ్రామంలో ఆపనందుకు గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అందుకే వెళు తున్న బస్సు ఆపి గ్రామ ప్రజలు ఆందోళన చేశారు. ఈ విషయంపై నారాయణపేట డిపో మేనేజర్ కు ఫోన్ చేయగా సరైన సమాధానం చెప్పలేదు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వేడుకలు

**టీ మీడియా, మార్చి 25, వనపర్తి బ్యూరో :** బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్లో ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు మైనార్టీ నాయకులు మాజీ హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, హాజరై మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ శాసనసభ్యులు , రావుల చంద్రశేఖర్ రెడ్డి, హాజరై మైనార్టీ సోదరులకు శు భాకాంక్షలు తెలియజేసి ఆ భగవంతుడు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నాను అంటూ తన భక్తి భవాని తెలియజేశారు. మునిగిల్లా వెంకట రాములు మనవరాలు చిరంజీవి ఏశ్వేశ్వని పట్టుచీర సారీ ఫంక్షన్ కార్యక్రమం హైదరాబాద్ 8వ బెటాలియన్ ఫంక్షన్ హాల్ కొండాపూర్ లో ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మునిగిళ్ళ వెంకట్ రాములు ఆహ్వానం మేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై చిరంజీవిని ఏశ్వేశ్వని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో మునిగిళ్ళ వెంకట రాములు, పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు లక్ష్యాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, మార్చి 25, ఆత్మకూరు :**



ఆత్మకూరు అమరచింత మున్సిపాలిటీలు తమ పరిధిలో గల నల్ల బిల్లులు ఆస్తి పన్నులు ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఆత్మకూరు అమరచింత మున్సిపల్ కమిషనర్ల తో సమావేశం నిర్వహించి మున్సిపాలిటీ పరిధిలో అస్తిపన్ను నల్ల పన్ను ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై దృష్టి సారించి, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా వసూలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల కనుగుణంగా పనిచేయాలని, పన్ను వసూళ్లకు వెళ్లే వారు అత్యధిక పన్నులు గల వివరాలు తమతో ఉంచుకోవాలని, బకాయలు ఉన్నవారికి ఇంటింటికి వెళ్లినప్పుడు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. రెండు మున్సిపాలిటీ పరిధిలో గల ఆదాయ వ్యాయాలు పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎల్లారీస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ లేకుంటే అనధికార లేఔట్లపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు మున్సిపాలిటీ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## టన్నెల్లో మరో మృతదేహం గుర్తింపు..

### -మిగతా ఆరుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్స్

**టీ మీడియా, మార్చి 25, నాగర్ కర్నూల్:** ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్లో కీలక పురోగతి సాధించారు. కన్వేయర్ బెల్ట్కు 50 మీటర్ల దూరంలో మరో మృతదేహాన్ని గుర్తించారు రెస్క్యూ సిబ్బంది.. మిగతా ఆరుగురి జాడ కోసం 32వ రోజు కూడా అవిశ్రాంతంగా రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.. సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలతో మట్టి, నీరు, %టీవీ% శకలాల తరలింపు పనుల్లో రెస్క్యూ సిబ్బంది మరింత వేగం పెంచారు. రెస్క్యూ ఆపరేషన్స్ పర్యవేక్షణ కోసం




ఐఏఎస్ శివశంకర్ను ప్రత్యేకాధికారిగా నియమించింది ప్రభుత్వం.. అంతేకాదు, మృతదేహాలన్నీ దొరికేవరకూ ఆపరేషన్ కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా పలు సలహాలు సూచనలు కూడా చేసింది.. ఈ క్రమంలోనే.. 32వరోజు.. ఓ మృతదేహం లభ్యమైంది.. మరో ఆరుగురి జాడ కోసం రెస్క్యూను మరింత ముమ్మరం చేశారు.అయితే.. రెస్క్యూ ఆపరేషన్.. అత్యంత కష్టంగా రిస్క్గా మారినట్లు పేర్కొంటున్నారు అధికారులు.. సీపేజ్ కారణంగా స్పాట్ పాయింట్ నుంచి ముందుకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. కిలోమీటర్ మేర సొరంగం గుల్లగా మారడంతో కూలిపోయే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.. దాంతో, ప్రత్యామ్నాయ మార్గాలపై ఆలోచన చేస్తున్నారు నిపుణులు.. ముఖ్యంగా రెండు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆలోచన చేస్తోంది నిపుణుల బృందం..ప్లాన్-ఎఇందులో భాగంగా %ఆ% ఆకారంలో బైపాస్ రూట్ తవ్వడం.. అందుకోసం కొండ పైనుంచి బ్లాస్ట్ చేయాలన్నది ప్లాన్.. అయితే.. సొరంగం పైనుంచి సుమారు 500 మీటర్ల ఎత్తు వరకు దాదాపు కిలోమీటర్ మేర కొండను తొలగించాల్సి ఉంటుంది.. అయితే, ఈ ప్లాన్ అమలు చేయాలంటే అటవీశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందిప్లాన్-బీఇందులో అపోజిట్ మార్గంలో టన్నెల్ బోరింగ్ మెషీన్తో డ్రిల్లింగ్ చేసుకుంటూ రావడం.. అయితే, ఇది చేయాలంటే ఆరేడు నెలలు ఆగాల్సిన పరిస్థితి ఉంది.. ఎందుకంటే, మన్నెవారిపల్లి నుంచి పనిచేస్తున్న టన్నెల్ బోరింగ్ మెషీన్ కూడా పనిచేయకపోవడంతో ముందుకెళ్లలేని పరిస్థితి నెలకొంది.. ఈ రెండు ప్లాన్స్లో దేనిపైన ముందుకెళ్లాలన్న నిపుణుల కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.. దీనిపై క్లారిటీ కూడా రావాల్సి ఉంది.



# యువతిపై అత్యాచారయత్నం

### పోలీసుల అదుపులో అనుమానితులు

**టి మీడియా, మార్చి 25,హైదరాబాద్ బ్యూరో :** ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. నిందితుల కోసం పోలీసులు 13 బృందాలుగా గాలిస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడి నుంచి తప్పించుకునే క్రమంలో కదులుతున్న రైలు నుంచి కిందకు దూకిన యువతికి ప్రస్తుతం యశోదలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.సెల్?ఫోన్ రిపేర్ చేయించుకుందామని వచ్చి, అగంతకుడి అత్యాచారయత్నం నుంచి తప్పించుకునే క్రమంలో కదులుతున్న రైలు నుంచి దూకిన యువతి కేసు కలకలం రేపుతోంది. ఘటన జరిగి రెండు రోజులు అవుతున్నా, ఇప్పటి వరకు నిందితుడి ఆచూకీ పోలీసులకు లభించలేదు. నిందితుడి కోసం మొత్తం 13 బృందాలు గాలిస్తున్నాయి. వీటిలో జీఆర్పీ 5, సైబరాబాద్ 6, ఎస్ఓటీ 1, సీసీఎస్ 1 బృందాలు ఉన్నాయి. ప్రధానంగా జీఆర్పీలో 2 బృందాలు సీసీటీవీ కెమెరాలను వెరిఫై చేస్తున్నాయి. మరో బృందం టెక్నికల్ ఎవిడెన్స్, మరో 2 బృందాలు హ్యూమన్ ఇంటిలిజెన్స్తో ముందుకు వెళ్తున్నాయి.

**పట్టాల వైపు నుంచి కోచ్లోకి :** గాలింపులో ఉన్న 13 బృందాలు వారు సేకరించిన డేటాను ప్రతి 30 నిమిషాలకు షేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే బాధితురాలి నుంచి వివరాలు సేకరించిన పోలీసులు, స్టేట్మెంట్?ను రికార్డ్ చేశారు. ఆమె చెప్పిన ఆధారాల ప్రకారం ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు మరిన్ని విషయాలు గుర్తించారు. గుండ్లపోచంపల్లి - గౌడవల్లి స్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగినట్లు తేల్చారు. లేడీస్ కోచ్లో యువతి ఒంటరిగా ఉందని భావించి ప్లాట్?ఫామ్ వైపు నుంచి కాకుండా పట్టాల వైపు నుంచి నిందితుడు కోచ్లోకి ఎక్కినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.సికింద్రాబాద్?లో రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతుండటంతో సీసీటీవీ కెమెరాలు అన్ని పని చేయడం లేదు. దీంతో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ మధ్యలో ఉన్న 14 రైల్వేస్టేషన్లు, వాటి సీసీటీవీ కెమెరాలు క్షుణ్నంగా పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఇప్పటి వరకు 150కి పైగా సీసీటీవీలు తనిఖీ చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని తెలిపారు. రైల్వే ఎస్పీ చందనా దీప్తి దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.

**నిలకడగా ఆరోగ్యం :** ప్రస్తుతం యువతి పరిస్థితి నిలకడగా ఉందని, మాట్లాడుతుందని, నిందితుడి గురించి పలు విషయాలు వెల్లడిస్తుందని పోలీసులు తెలిపారు. రైలు నుంచి దూకిన కారణంగా ఆమెకు దవడకు శస్త్రచికిత్స చేయాలని వైద్యులు వెల్లడించారు. కాలు విరగడంతో దానికి సర్జరీ నిర్వహిస్తామని తెలిపారు. పై దంతాలు ఊడిపోవడంతో అవసరాన్ని బట్టి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, బాధిత యువతికి వైద్య ఖర్చులు మొత్తం బీజేపీ భరిస్తుందని ఇప్పటికే తెలిపారు.

### వెలుగులోకి నిత్యానంద

# కొత్త ఘనకార్యం

- బొలీవియన్ దేశాన్ని సైతం వదల్లేదు
- 4 .80 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమికబ్జా



**టి మీడియా, మార్చి 25,న్యూఢిల్లీ :** కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచినస్వయం ప్రకటితసన్యాసి నిత్యానంద మరోసారివార్తల్లో నిలిచారు.నిత్యానంద ఇప్పుడుకైలాస సరిహద్దులను విస్తరించాలను కుంటున్నాడని చెబుతున్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమాచారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి.నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజనుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,455 గా ప్రతిపాదించారు.ఈ మేరకు బొలీవియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస" అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది. అంతర్జాతీయ కథనాల ప్రకారం, కైలాస ప్రతినిధులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి బొలీవియాలో చాలా నెలలుగా ఉన్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి స్థానిక నాయకుల సహాయం తీసుకున్నారు. ఒప్పందం ఖరారైన తర్వాత, నిత్యానంద బృందం ప్రజల నుండి ఒప్పందంపై సంతకం చేయించుకుంది.అయితే, ఈ వార్త వెంటనే స్థానిక మీడియాకు లీక్ అయింది. మీడియాలో వార్తలు వచ్చిన తర్వాత, నిత్యానంద, అతని శిష్యులు స్థానిక జర్నలిస్టులను బెదిరించారని, అయతే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగినప్పుడు, నిత్యానంద ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేసిందని చెబుతున్నారు.నిత్యానంద 2019 నుండి భారతదేశం నుండి పరారీలో ఉన్నాడు. అతనిపై అనేక తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. దేశం విడిచి పారిపోయిన నిత్యానంద కైలాస అనే నకిలీ దేశాన్ని స్థాపించారు. దానికి సొంత కరెన్సీ, రాజ్యాంగం ఉందని చెప్పుకుంటున్నారు. 2010 సంవత్సరంలో, నిత్యానందకు సంబంధించిన ఒక అశ్లీల సీడీ బయటకు వచ్చింది. దాని కారణంగా అరెస్టు కూడా చేశారు పోలీసులు. 2012లో నిత్యానందపై అత్యాచారం కేసులు నమోదయ్యాయి. 2019లో, ఇద్దరు బాలికలను కిడ్నాప్ చేసి బందీగా ఉంచినందుకు నిత్యానందపై కేసు నమోదైంది. ఇక తర్వాత నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. నిత్యానంద దేశం విడిచి పారిపోవడం వల్ల అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు భారతీయ పోలీసులు.